జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 13-6-2025 పేజీలు : 6



3 లో..

# బెల్ట్ షాప్ పై దాడి... భారీగా మద్యం పట్టివేత

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

- ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- గడిచిన ఐదు నెలల్లో మద్యం సేవిస్తూ వాహనం నడుపుతూ పట్టుబడ్డ 3200 మంది
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.



జగిత్యాల టౌన్, జూన్ 12,(ప్రజాజ్యోతి):

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గడిచిన ఐదు నెలల్లో వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమానలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు( 5 రోజులు ఇద్దరికి, 4 రోజులు నలుగురికి , 2 రోజులు ఒక్కరికీ ) వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విదించడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఒక వేల మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-%XX% కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు.

మిగతా 4లో...

# జగిత్యాల పట్టణంలో ప్రధాన సమస్య యావర్ రోడ్డు

- 60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలి
- నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలి
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల టౌన్, జూన్ 12,(ప్రజాజ్యోతి):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం.జగిత్యాల పట్టణంలో ప్రధాన సమస్య యావర్ రోడ్డు అని, జగిత్యాల జిల్లా కేంద్రం కావడం తో ట్రాఫిక్ రద్దీ పెరిగింది, 2008-2009 లో యావర్ రోడ్డు విస్తరణకు ప్రయత్నం చేయడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు కోసం బైపాస్ రోడ్డు వేసి, గొల్లపల్లి, ధర్మపురి రోడ్డు తో లింక్ చేశాం.60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలని విన్నవించినం.టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ప్రతిపాదించారు.2018 లో యావర్ రోడ్డు విస్తరన చేపడితే. కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తదో అని అప్పటి మున్సిపాల శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు తొక్కి పెట్టారు.బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు విస్తరించారు.విస్తరణలో నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తే అప్పుడే అమలు అయ్యేది.ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా టీ డీ అర్ తెర పైకి తీసుకు వచ్చి ఐదేళ్లు గడిపారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకపోయినా నాకున్న అనుభవం, జగిత్యాల అభివృద్ధి కోసం యావర్ రోడ్డు విస్తరణ లో స్థలం కోల్పోయే వారికి నిధులు జూన్ 29, 2024న ముఖ్య మంత్రికి లేఖ రాశాను.

మిగతా 4లో...

## పలువురు ఉన్నతాధికారుల బదిలీ

- అశ్విని తానాజి వాకడే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)
- ప్రపుల్ దేశాయ్ కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్

కరీంనగర్ టౌన్, జూన్ 12:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్‌లో పలువురు ఉన్నతాధికారులు బదిలీ అయ్యారు. కరీంనగర్ మున్సిపల్ కమిషర్‌గా విధులు నిర్వహిస్తున్న చాహత్ బాజ్‌పేయి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషర్‌గా బదిలీ అయ్యారు. వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కమిషర్‌గా విధులు



నిర్వహిస్తున్న అశ్విని తానాజి వాకడే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బదిలీ అయ్యారు. అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు)గా విధులు నిర్వహిస్తున్న ప్రపుల్ దేశాయ్ కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్‌గా బదిలీ చేస్తూ జీఆర్‌టీ నం.779 ద్వారా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ లు పంపిణీ



**కొనరావుపేట:జూన్.12(ప్రజాజ్యోతి):** మండలంలోని కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన తల్లిదండ్రుల తో ఉపాధ్యాయ సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఉచిత సౌకర్యాలు విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మెరుగు స్రవంతి, విద్యాభిమానిమాజీఎస్ఎంసిచైర్మన్వీర వేణి తిరుపతి ప్రధానోపాధ్యాయులు బుర్ర పరశురాములు ఉన్నారు.

## ఉచిత శిక్షణకు ఇంటర్వ్యూలు



**గోదావరిఖని , జూన్ 12 (ప్రజా జ్యోతి):** సింగరేణి ఆర్జీ1 జివిటిసిలో కిమ్స్ ఫౌండేషన్,టెక్ మహీంద్రా సంయుక్త భాగస్వామ్యంతో ఉచిత శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించారు.కిమ్స్ ఫౌండేషన్ హెచ్ ఆర్ మేనేజర్ ఇంటర్వ్యూలను జూమ్ మీటింగ్ ద్వారా నిర్వహించారు.118 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 85 మంది యువతులు మాత్రమే ఇంటర్వ్యూకు హాజరయ్యారు.ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 16 నుంచి హైదరాబాద్ కిమ్స్ ఫౌండేషన్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ,భోజనం ఉచిత వసతి,శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిఎం తెలిపారు.నెలకు రూ.15వేల నుండి రూ.25వేల వరకు వేతనం ఉంటుందని,ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల నిరుద్యోగ యువతులకు అందించేందుకు ప్రాథమికంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ యన్.దేనీల్ కుమార్,డీజీఎం కృష్ణ మురళి,వేణుగోపాల్,మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందజేత




**కోనరావుపేట: జూన్.12.(ప్రజా జ్యోతి):** మండలంలోని సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే మంజుల కొలనూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేని మహేష్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అలవల లక్ష్మి పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 14న హైదరాబాద్ లో బీసీల పోరుబాట పుస్తకావిష్కరణ

### -హాజరుగా కానున్న ఈటెల -బిజెపి నాయకురాలు కందుల

**గోదావరిఖని , జూన్ 12 (ప్రజా జ్యోతి):** ప్రముఖ ఐఏఎస్ ఆఫీసర్ అధికారి పరికిపండ్ల నరహరి ప్రముఖ న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ రచించిన బీసీల పోరుబాట పుస్తకాన్ని హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ లోని ఎన్టీఆర్ ఆడిటోరంలో ఆవిష్కరించనున్నట్లు బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి ఆలయ ఫౌండేషన్ ప్రతినిధి ఐత శివకుమార్ తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పై 6ఏళ్లపాటు 6రాష్ట్రాలలో పరిశోధించి రచించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ తో పాటు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,టి పి సి సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్సీలుఅద్దంకిదయాకర్, దాసోజు శ్రావణ్,టిఎస్ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి తో పాటు ఇతర ప్రముఖులు



హాజరుకానున్నట్లు చెప్పారు.పుస్తక స్ఫూర్తితో బీసీలు ఏకతాటిపైకి వచ్చి ఐక్యంగా అన్ని రంగాలలో ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పుస్తకానికి సంబంధించిన బ్రోచెర్లను విడుదల చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు సబ్బు మల్లయ్య,కోడూరు రమేష్,ఎం.సతీష్,అపర్ణ,సత్యనారాయణ,సంజీవ్,రాజకుమార్,సు మలత హర్ష,కళ్యాణ్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్య అందించాలి

**చొప్పదండి, జూన్ 12(ప్రజా జ్యోతి):** ప్రైవేట్ పాఠశాలల్లో బహుజన పిల్లలకు 25 శాతం ఉచిత విద్యను అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులను తక్కువ జీతంతో పని చేయించుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులకు సరైన విద్యను అందించడం లేదని, ఫీజులు మాత్రం అత్యధికంగా తీసుకుంటున్నారన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులు ఉన్న ఫీజులు మాత్రం తగ్గించడం లేదని విమర్శించారు. చొప్పదండి మండలంలోని అర్హత లేని పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.
పాఠశాలలో అన్ని వసతులు ఉండాలని, లేనిపక్షంలో వాటిని సీజ్ చేయాలని కోరారు.

# కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ కరెక్షన్ల మీద లేదు: కృష్ణారెడ్డి

**చొప్పదండి, జూన్ 12(ప్రజా జ్యోతి):** కలెక్షన్ల మీద చూపిన శ్రద్ధ కరెక్షన్ ల మీద చూపక పోవడమే భూ సమస్యలకు మూల కారణమనిఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.చొప్పదండి మండలం రాగంపేటలో భూభారతి రెవెన్యూ సదస్సునుగురువారం నిర్వహించారు.ఈ సదస్సుకు అధిక సంఖ్యలోరైతులు హాజరై తమదరఖాస్తులనుసమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ రెవెన్యూ గ్రామాలను పరిపాలించిన రెవెన్యూ అధికారులు కలెక్షన్ల మీద చూపిన శ్రద్ధ కరెక్షన్ల మీద చూపకపోవడం రెవెన్యూ సమస్యలకు కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి తాహసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలోడిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ



ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, త్రిపాల్ సింగ్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు, స్థానిక మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, గుంట రవి, తొట్ల గంగ మల్లయ్య, రెవెల్లి సర్పంచ్, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత పై అవగాహన

**గోదావరిఖని , జూన్ 12 (ప్రజా జ్యోతి):** సింగరేణి ఆర్జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత పై అవగాహన కల్పించారు.బుధవారం ఆర్జీవన్ జిడికె 1అండ్3ఇంక్లైన్ ను జీఎం తో పాటు ఏరియా ఇంజనీర్,గని మేనేజర్,సేఫ్టీ ఆఫీసర్,పిట్ సెక్రెటరీ గనిని సందర్శించారు.ఉద్యోగులకు ఉత్పత్తి,ఉత్పాదకత, నాణ్యత,రక్షణ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఈ నెలలో ఇప్పటివరకు గాను 100% ఉత్పత్తి తో ముందుకుసాగుతున్నగనిఉద్యోగులనుఅభినందించారు.జీ.ఎం.సే ఫ్టీ కార్పొరేట్ ఆదేశానుసారం ప్రాణాంతక ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక భద్రత అవగాహన పై వివరించారు.సింగరేణి 2014 సంవత్సరం నుండి ప్రతి జూన్ లో జరుగుతున్న ప్రాణాంతక ప్రమాదాలను వివరించారు.ఈ సంవత్సరం 2025 జూన్ లో భవిష్యత్ లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా




చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగికి ఉందన్నారు.కంపెనీ లో జరిగిన వివిధ రకాల ప్రమాదాలను వివరిస్తూ చిన్న చిన్న అజాగ్రత్తల వల్లే ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు.ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉత్పత్తితో పాటు సేఫ్టీని కూడా ఉద్యోగులు గుర్తుంచుకోవాలన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన నూతనంగా నియామకమైన టౌన్ ఇన్స్పెక్టర్



**జగిత్యాల టౌన్, జూన్ 12,(ప్రజాజ్యోతి):** జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ గురువారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని కలిసి పూల మొక్కను అందజేశారు.

## రైతులు యూరియ వాడకాన్ని తగ్గించాలి



**కోనరావుపేట:జూన్.12(ప్రజా జ్యోతి):** రైతులు పంటలలో యూరియ వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్త పి.మాధవి సూచించారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో చేపట్టవలసిన ఆధునిక పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు అధిక దిగుబడులకు కోసం చేపట్టాల్సిన వ్యవసాయ సాంకేతిక విధానాలపై ,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలను, పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఏ వెంకట్రామ్, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడాస్థలాన్ని కాపాడాలి



**కోనరావుపేట:జూన్.12(ప్రజా జ్యోతి):** మండలంలోని సుద్దాల ప్రభుత్వ పాఠశాల క్రీడా స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని గ్రామస్తులు రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాల క్రీడాస్థలాలు కొందరు కబ్జాదారులు చదును చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి పాఠశాల క్రీడా స్థలం కబ్జా కాకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబోజీ లక్ష్మీ నారాయణ,కాశవేనిమహేష్,ఎరవెల్లినాగరాజు,ఉప్పులగంగయ్య,అంజయ్య ,రమేష్,ప్రవీణ్,దేవయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్-12:** గురువారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అన్ని సదుపాయాల గురించి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేని పక్షంలో వివరాలు అందించాలని, వెంటనే వాటిని తెప్పించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని, గ్రంథాలయానికి వచ్చే పాఠకుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు



పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గోర్లు మృత్యువాత

**సుల్తానాబాద్ జూన్ 12 (ప్రజా జ్యోతి):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో గొర్లు మృత్యువాత పడ్డ ఘటన సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బొంతకుంటపల్లి గ్రామానికి చెందిన గొర్ల కాపరి గుండేటి కుమార్ గ్రామ శివారులో గొర్ల మందను మేపడానికి వెళ్లగా రెండు గోర్లు ట్రాన్సఫర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగిందని తెలిపారు. వాటి



విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని కుమార్ కన్నీరు మున్నీరుగా విలపించారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్ఫారం చుట్టూ ఎలాంటి కంచ వేయకపోవడంతో మూగజీవాలు మృతి చెందడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని గుండేటి కుమార్ విద్యుత్ అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.

# గాంధీనగర్ సమస్యలు తీర్చండి

**చొప్పదండి, జూన్ 12(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీ ఆరవ వార్డు గాంధీనగర్ కాలనీ వాసులు తమ సమస్యలను తీర్చాలని కోరుతున్నారు. తమ కాలనీకి డ్రైనేజీ, సీసీ రోడ్డు, కరెంట్ సౌకర్యం కల్పించాలని రెండు సంవత్సరాల నుండి వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఇబ్బందులు, సమస్యలపై గతంలోనే కమిషనర్ కు విన్నవించామని చెప్పారు. డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్డు మీదికి వచ్చి దుర్గంధం



వెదజల్లుతోందని, దోమలతో రోగాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ సౌకర్యం నిమిత్తం కరెంటు పోలు వేసినా దానికి ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదన్నారు.

ఇప్పటికైనా తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# బెల్ట్ షాప్ పై దాడి...భారీగా మద్యం పట్టివేత



**కరీంనగర్ క్రైం,జూన్ 12,ప్రజాజ్యోతి:** మండలంలోని ఆరెపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుపై గురువారం కరీంనగర్ రూరల్ పోలీసులు దాడి చేసి 101 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు,ఈ సందర్భంగా రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరెపల్లి గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తి తన ఇంటిలో బెల్ట్ షాపు నిర్వహిస్తూ కాలనీలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని 100 డయల్ కు కాల్ వచ్చింది,వెంటనే పోలీసులు ఆరేపల్లిలోని శ్రీను ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా తన ఇంటి వెనకాల ఉన్న గడ్డివాములో సుమారు 101 లీటర్ల మద్యం బాటిల్స్,ఒక సెల్ ఫోను లభించాయి, మద్యం విలువ సుమారు 45 వేల వరకు ఉంటుంది,శ్రీనును అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేశాము,ఇక పై ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్మినా కాలనీలో ఉన్న ప్రజలను ఇబ్బందుల గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు,

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల జూన్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధిః** చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్



జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో ప్రధాన సమస్య యావర్ రోడ్డు

**- 60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలి**

**- నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలి**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, జూన్ 12,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం.జగిత్యాల పట్టణంలో ప్రధాన సమస్య యావర్ రోడ్డు అని, జగిత్యాల జిల్లా కేంద్రం కావడం తో ట్రాఫిక్ రద్దీ పెరిగింది, 2008-2009 లో యావర్ రోడ్డు విస్తరణకు ప్రయత్నం చేయడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు కోసం బైపాస్ రోడ్డు వేసి, గొల్లపల్లి, ధర్మపురి రోడ్డు తో లింక్ చేశాం.60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలని విన్నవించినం.టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ప్రతిపాదించారు.2018 లో యావర్ రోడ్డు విస్తరన చేపడితే. కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తదో అని అప్పటి మున్సిపాల శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు తొక్కి పెట్టారు.బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు విస్తరించారు.విస్తరణలో నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తే అప్పుడే అమలు అయ్యేది.ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా టీ డీ అర్ తెర పైకి తీసుకు వచ్చి ఐదేళ్లు గడిపారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకపోయినా నాకున్న అనుభవం, జగిత్యాల అభివృద్ధి కోసం యావర్ రోడ్డు విస్తరణ లో స్థలం కోల్పోయే వారికి నిధులు జూన్ 29, 2024న ముఖ్య మంత్రికి లేఖ రాశాను.ముఖ్య మంత్రి స్పందించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించడంతో అన్నపూర్ణ చౌరస్తా నుండి నూతన బస్టాండ్ వరకు 100 కోట్లు అవసరం అవుతాయని అధికారులు డిసెంబర్ 2024లో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ ద్వారా నివేదిక సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం జగిత్యాల చుట్టూ విస్తరించిన ప్రాంతల కోసం రూ 20 కోట్లు, పట్టణ పరిధిలో రూ 50 కోట్లు స్పెషల్ గ్రాంట్ గా మంజూరు చేసింది.ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు యావర్ రోడ్డు విస్తరణ ప్రధానంగా సమస్యగా భావిస్తున్న తరుణంలో ప్రణాళిక బద్దంగా, యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ 50 కోట్లు వెచ్చించాలి.యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత, యావర్ రోడ్డు జాతీయ రహదారి కావడంతో రోడ్డు నిర్మాణానికి కూడా ఎంపీ సహకారం తీసుకుని నిధులు మంజూరు చేసుకునే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మునిసిపాలిటీ కి ప్రత్యేకం గా కేటాయించిన రూ 50 కోట్లు రోడ్డు విస్తరణలో నిర్మాణాలు కోల్పోయే వారికి పరిహారం చెల్లింపులు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరారు కలెక్టర్ చొరవ చూపాలని అన్నారు.డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులు 3500 కుటుంబాలను గుర్తించి, వివిధ వార్డుల్లో నీ ఓటర్ల తో నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ నీ రెండు వార్డులుగా విభజన చేయాలి.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎలక్షన్ కమిషనర్ కు లేఖ రాశాను.నూకపల్లి లో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.సమావేశంలో బండ శంకర్, కొత్త మోహన్, కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, చందా రాధ కిషన్, జితేందర్, మున్నా, మొగిలి, రఘువీర్,గుండా మధు,గిరిధర్, సాయి, జగదీశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

**-ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.**

**-గడిచిన ఐదు నెలల్లో మద్యం సేవిస్తూ వాహనం నడుపుతూ పట్టుబడ్డ 3200 మంది**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.**




**జగిత్యాల టౌన్, జూన్ 12,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గడిచిన ఐదు నెలల్లో వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమానలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు( 5 రోజులు ఇద్దరికి, 4 రోజులు నలుగురికి , 2 రోజులు ఒక్కరికీ ) వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విదించడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఒక వేల మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-%××% కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల జూన్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధిః** ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లోని వారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సరస్వతి ఆలయ వార్షికోత్సవాలు

**మల్యాల, జూన్12, ప్రజా జ్యోతి:** మల్యాల మండలం నూకపల్లి అర్బన్ కాలనీలో శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి ఆలయం (ఏకాదశ )11వ వార్షికోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఎా రి ్ష కో త ్స వ కార్యక్రమంలో భాగంగా శ్రీ సరస్వతి దేవి మూల విరాట్ కు ప్రత్యేకమైన అభిషేకం ఫల పుష్ప అలంకరణ, విశిష్ట పూజలు, హెూమము, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. గురువారం సాయంత్రం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి సేవలో భక్తులతో పాటు శునకం ఆలయం చుట్టూ తిరగడం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మీనరసింహ శర్మ ,ఆలయ కమిటీ సభ్యులు బండారి వేణుగోపాలరావు, బండారి దివాకర్ రావు, ఎలిమిల్ల సత్తయ్య ,గంప రాములు, కృష్ణారావు, చకినం ప్రసాద్, భువనగిరి సురేష్ కుమార్, దామోదర్ రావు, రంగు మహేష్, ముసలపు మహేష్, ప్రవీణ్ రావు, వంశీ బాబు, క్రాంతి ,స్థానిక గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం

**కొనరావుపేట: జూన్.12(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన నేరెళ్ల సాహెబ్ గౌడ్ 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుల వీరబోయిని తిరుపతి యాదవ్ అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ప్రభుత్వ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బలగం కమలాకర్ తాళ్లపల్లి విజయ్ గౌడ్ వీరబోయిని దేవేందర్ యాదవ్ సుద్దాల చంద్రయ్య మెరుగు దేవయ్య బుర్ర రాజు సుద్దల బాబు గ్రామస్తులు పాల్గొన్నారు



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి- విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 12, (ప్రజాజ్యోతి):** అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

## ఆరోగ్యం ఎలా ఉందంటూ లబ్ధిదారుని ఇంటికి వెళ్లిన ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారులు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 12, (ప్రజాజ్యోతి):** నగునూరు గ్రామానికి చెందిన రాజయ్య ఇటీవల కిడ్నీ సంబంధిత చికిత్సను రాజీవ్ ఆరోగ్యశ్రీ లో ఉచితంగా పొంది ఇంటికి వెళ్ల గా గురువారంరాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారులు జనరల్ మేనేజర్ రాంబాబు, శ్రీనివాస్, రాజు లు ఆరోగ్యం ఎలా ఉందంటూ నేరుగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శ్రీ లో ఉచితంగా చికిత్స పొందిన విధానంను, ఆసుపత్రిలో ఉచిత ,భోజన వసతి, ఆపరేషన్ తీరు గురించి లబ్ధిదారున్ని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోఏమైనా ఇబ్బందులు ఎదురైనవా.. అంటూ రాజయ్యను ప్రశ్నించగా నాకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్నానని , నాకు సహకరించిన ప్రభుత్వానికి, ఆరోగ్య శ్రీ అధికారులకు కృతజ్ఞతలు అంటూ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జూబ్లీ నగర్ కు చెందిన పావని ఇంటికి కూడా వెళ్లి ఆరోగ్యం ఎలా ఉందంటూ అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా జరిగిందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట కరీంనగర్ రాజీవ్ ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ రాజు, జిల్లా మేనేజర్ విజయ్ కుమార్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు





**మల్లాపూర్ జూన్ 12,ప్రజాజ్యోతి:** ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ మెదక్,నిజామాబాద్ ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి ని,సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాడు గోదావరి అంజిరెడ్డి ని గురువారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మండలంలోని మొగిలిపేట్, మల్లాపూర్ గ్రామానికి చెందిన సీఎంరిలీఫ్ ఫండ్ దరఖాస్తులను ఇచ్చారు.అలాగే మల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎమ్మెల్సీ నిధుల నుండి గదులు,మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధిఅర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**



**రాయపర్తి జూన్ 12 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం,ఊకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇండ్లకు గురువారం భూమి పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన మాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇల్లు అందిస్తుందని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు, మొదటి విడతగా నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇండ్లు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి

**జగిత్యాల వ్యవసాయ శాస్త్రవేత్తలు**

**నాచుపల్లిలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం**



**కొడిమ్యాల,జూన్ 12,(ప్రజాజ్యోతి):** రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు,ఏఓ సూచించారు.గురువారం కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,జగిత్యాల శాస్త్రవేత్తలు పద్మజ,స్వాతి మాట్లాడుతూ వానాకాలంలో వేయాల్సిన వరి వంగడాలు,వరి సన్న రకాలు,ఇతర పంటలలో వచ్చే తెగుళ్లు,పురుగులు వాటి నివారణ గురించి వివరించడం జరిగింది.ఏఓ జ్యోతి మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడకూడదని,దుక్కిలో సూటి ఎరువులు అయిన డీఏపీ లాంటివి వాడుకోవాలని,యూరియా వాడకాన్ని తగ్గించి అవసరమైన మేరకే వాడుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఉసిరి మొక్క నాటి కార్యక్రమాన్ని ముగించారు.ఏఈఓ శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మల్లాపూర్ జూన్ 12ప్రజాజ్యోతి:** కేజీబీవీ లో గెస్ట్ లెక్చురల్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీలత గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.మల్లాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రారంభం కానున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తులకి ఆహ్వానించినట్లు తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఈనెల 16 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ కు బీఈ,బీటెక్, సిఎస్ఈ,ఐటి, ఎంసీఏ,ఎంఎస్సి,కంప్యూటర్స్ ఎంఎస్ఐటి, ఎమ్మెస్ ఐఎస్, చదివిన వారు ఇంగ్లీష్ సబ్జెక్టుకు ఎంఎస్సీ ఇంగ్లీష్, బీఈడీ చదివిన వారు అర్హులని తెలిపారు

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**మరిపెడ,జూన్12(ప్రజాజ్యోతి):** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని వీరబోయిన మురళి కి చెందిన పాడి గేదె బుధవారం మేతకు వెళ్లి గాలికి తెగిపడిన విద్యుత్ వైర్లకు తగిలి చనిపోవడం జరిగింది.గేదె విలువ సుమారు 80.000/-ఉంటుందని ప్రభుత్వం అదుకోవాలని మురళి వేడుకుంటున్నాడు.

## బీసీ ప్రజాసంఘం రాష్ట్ర సెక్రెటరిగా గుడికందుల వీరేశం

**-నాయిని భారత్ వాసం సాంబయ్య వేల్పుల అనిల్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన వీరేశం**

**సంగెం,జూన్12(ప్రజాజ్యోతి):** బీసీ ప్రజా సంఘం రాష్ట్ర సెక్రెటరిగా మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గుడికందుల వీరేశంను నియమిస్తూ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షుడు నాయిని భారత్ గురువారం రోజున నియామకపత్రం అందజేశారు.జిల్లాలోని ఓ సిటీలో రాష్ట్ర బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షుడు నాయిని భారత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంగెం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన వీరేశంను రాష్ట్ర సెక్రటరీగా నియమించినట్లు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి నన్ను సెక్రెటరిగా నియమించినందుకు నాయిని భారత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,సంగెం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ కు రుణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ రాష్ట్ర కార్యదర్శి చిత్తారి రజిత-సంజీవ్ కుమార్,తదితరులు ఉన్నారు.

## మిల్స్ కాలనీ సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వరంగల్ సిటీ, జూన్12(ప్రజాజ్యోతి):** వరంగల్ డివిజన్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై బొల్లం రమేష్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం లోని రంగశాయిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కిల వరంగల్ పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ ఆధ్వర్యంలో సిఐని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించారు.